క్లుప్తంగా

కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడమే మానవత్వం



ఆగిరిపల్లి: కష్టాల్లో ఉన్నవారికి సహాయపడడం మానవత్వం అని హీల్ సంస్థ కార్యదర్శి తాతనేని లక్ష్మి అన్నారు. తోటపల్లిలోని హీల్ సంస్థలో వ్యాపారవేత్త అడుసుమిల్లి ప్రతాప్, తన భార్య జ్ఞాపకార్థం అందజేసిన విరాళంతో హీల్ కృత్రిమ అవయవ కేంద్రం నుంచి నిడదవోలుకు చెందిన బాలిక బట్టు శృతికి కృత్రిమ కాలును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో కూరపాటి అజయ్‌కుమార్, డైరెక్టర్ భాస్కర్, సీనియర్ టెక్నీషియన్ చిన్నా పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



చాట్రాయి: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలను తప్పకుండా పాటించాలని ఎంపీడీవో మంగా కమారి తెలిపారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఆయా పార్టీల వారు ఏర్పాటు చేసుకున్న రాజకీయ పార్టీ ఫ్లెక్సీలను తొలగించాలని ఆమె కోరారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



విస్సన్నపేట: తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ మాదిగల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. మంగళవారం తిరువూరులో నిర్వహించే వైఎస్సార్ సీపీ మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీసెల్ నాయకుడు, ఎంపీటీసీ సభ్యుడు గద్దల మల్లయ్య, కోపూరి తిరుపతి రావు, గొర్రె లాజరస్, తాణంకి రాంబాబు, మాజీ సొసైటీ అధ్యక్షుడు మేకల రవి, మాజీ సర్పంచ్ పల్లెపాం లక్ష్మయ్య, కె.ఏషియా, ప్రసాదరావు, దాసు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో జైభీమ్ అసోసియేషన్ ప్రారంభం



తిరువూరు: స్థానిక ఆర్టీసీ డిపోలో సోమవారం జైభీమ్ అసోసియేషన్‌ను ప్రారంభించారు. అసోసియేషన్ డిపో అధ్యక్షుడిగా బీ దొరబాబు, కార్యదర్శిగా వీ శాంసన్, కోశాధికారిగా వీవీ కృష్ణలను ఎన్నుకున్నారు. నూతన కమిటీ తొలి సమావేశంలో రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కిరణ్ బుజ్జి, ప్రధాన కార్యదర్శి బీవీఎస్ఎస్ నారాయణ పాల్గొన్నారు. డిపో మేనేజరు వేణు, ఇతర అధికారులను కలిసిన అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తమ కార్యక్రమ వివరాలను తెలియజేశారు.

పేకాట శిబిరాలపై దాడి

ఇబ్రహీంపట్నం: మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరాలపై పోలీసులు ఆదివారం రాత్రి దాడులు చేశారు. ఈ దాడుల్లో 14 మందిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఇబ్రహీంపట్నం గాజులపేట సడక్‌రోడ్డులోని కాలనీలో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు పోలీసులు దాడిచేసి ఆరుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.8,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. చిలుకూరులో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేసి వారి వద్ద లభించిన రూ.17,600 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐలు పాపారావు, బి.అనూష కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ ఎం.సత్యన్నారాయణ తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల తనిఖీ

నందిగామ: ఎన్నికల నియమావళి పాటించకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఆర్డీఓ ఎ.రవీంద్రరావు హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో మండలంలోని పలు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలను సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్నికల నియమావళికి సంబంధించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు ప్రతి ప్రభుత్వ అధికారి, సిబ్బంది కచ్చితంగా ఎన్నికల నియమావళి పాటించాలన్నారు.

శిలువమార్గం నిర్వహించిన క్రైస్తవులు

చిల్లకల్లు(జగ్గయ్యపేట): మానవుల పాపాల పరిహారార్థం ప్రభువు ఏసుక్రీస్తు శిలువను ధరించాడని ఆర్‌సీఎం ఫాదర్ కూరపాటి బాల అన్నారు. చర్చి ఆధ్వర్యంలో గ్రామం నుంచి ముచ్చింతాల వరకు క్రైస్తవులు సోమవారం శిలువ మార్గం నిర్వహించారు.

కాపుల సంక్షేమం వైఎస్సార్ సీపీతోనే..

- రాష్ట్ర కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషగిరి
- వైఎస్సార్ సీపీ కాపు ఆత్మీయ సమ్మేళనం



కాపుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అడపా శేషగిరి, స్వామిదాసు, తదితరులు

తిరువూరు: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కాపులను దశాబ్దాల కాలంగా నిర్లక్ష్యం చేసిందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాపులకు కీలక పదవులు అప్పగించారని రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరి అన్నారు. సోమవారం తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కాపు ఆత్మీయ సమ్మేళనం లక్ష్మీపురంలో జరిగింది. వంగవీటి మోహనరంగా హత్య సంఘటనలో అవగాహన రాహిత్యంతో తిరువూరు టీడీపీ అభ్యర్థి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టీడీపీ అంతం రంగా పంతమని, దానిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నెరవేరుస్తారని శేషగిరి పేర్కొన్నారు. రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన కాపులకు ఎమ్మెల్యే, ఎంపీ పదవులతో పాటు పలు నామినేటెడ్ పదవులు ఇచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని, కాపులు వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేదని విమర్శించే టీడీపీ నాయకులు ఒక్కసారి గ్రామ సచివాలయాలను చూడాలన్నారు.సచివాలయ వ్యవస్థను చేరువ చేసిన జగన్ రాష్ట్ర ప్రగతికి దార్శనీకుడన్నారు.

సామాజిక న్యాయం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం..

తిరువూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు మాట్లాడుతూ సామాజిక న్యాయం ఒక్క వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమన్నారు. అక్రమ పొత్తులతో ఎన్నికల్లో పోటీచేసేవారు, అలజడులు సృష్టించేవారికి ఓటేయవద్దని విజ్ఞప్తి చేశారు. పొత్తుల కోసం వెంపర్లాడే పవన్‌కల్యాణ్ కాపు కుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని, బీజేపీతో టీడీపీ జతకట్టడం అవకాశవాదానికి పరాకాష్టగా కనిపిస్తోందని విమర్శించారు. గతంలో బీజేపీపై ఘోరమైన విమర్శలు చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు ఏ ముఖం పెట్టుకుని ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్నారని ప్రశ్నించారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, రాష్ట్ర కాపు సంఘ నాయకులు ఆకుల శ్రీనివాస్, ఆలపాటి ఉమామహేశ్వరరావు, వెలుగోటి ఆదినారాయణ, తిరుమలశెట్టి వేణుబాబు, పెమ్మిరాజు ఆంజనేయులు, నెర్ల శ్రీనివాస్, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ నల్లగట్ల సుధారాణి, తిరువూరు నగర పంచాయతీ వైస్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, కౌన్సిలర్లు పసుపులేటి శేఖర్‌బాబు, రామవరపు మంజుల తదితరులు పాల్గొన్నారు.



కాపుల ఆత్మీయ సమావేశానికి తరలివెలుతున్న నాయకులు

విస్సన్నపేట నుంచి..

విస్సన్నపేట: తిరువూరులో వైఎస్సార్ సీపీ కాపుల ఆత్మీయ సమావేశానికి విస్సన్నపేట నుంచి కాపు నాయకులు 20 కార్లలో స్వచ్ఛందంగా తరలివెల్లారు. మాజీ వైస్ఎంపీపీ ఓలేటి దుర్గారావు జెండా ఊపి కారుల ర్యాలీని ప్రారంభించారు. వైస్ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ రెడ్డి శేషగిరి, సొసైటీ అధ్యక్షుడు రెడ్డి ముత్యాలరావు, నాయకులు అబ్బినేని హరి, కృష్ణ తరలివెల్లారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

కనిమెర్ల(మైలవరం): పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల దత్తత గ్రామమైన కనిమెర్ల తండాలో స్పెషల్ క్యాంపులో భాగంగా మూడవ రోజు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రత, ఆరోగ్యం అనే అంశంపై గ్రామస్తులకు కళాశాల విద్యార్థులు సోమవారం అవగాహన కల్పించారు. కళాశాల ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి. శివ హరిప్రసాద్ మాట్లాడుతూ స్పెషల్ క్యాంపులో భాగంగా విద్యార్థులు తండా స్కూల్ ఆవరణ, గ్రామ వీధులను శుభ్రం చేశారు. బాలికాసంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఇన్‌చార్జి ఎస్.ఉమామహేశ్వరరెడ్డి, వివిధ విభాగాల ఇన్‌చార్జిలు, వలంటీర్లు పాల్గొన్నారు.



కనిమెర్ల తండాలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో విద్యార్థులు

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

కలగర రామచంద్రాపురం (విస్సన్నపేట): మండలంలోని కలగర రామచంద్రాపురం గ్రామంలో అలివేలుమంగా గోదా సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని వీక్షించారు. అనంతరం అన్నసమారాధన చేశారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, గ్రామ సర్పంచ్ దేశిరెడ్డి రమ, దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బి.వెంకటరెడ్డి, పాల్గొని స్వామివారి కల్యాణం వీక్షించారు.

నేడు కోర్టు ప్రాంగణాలు ప్రారంభం

నందిగామ: పట్టణంలో నూతనంగా నిర్మించిన కోర్టు ప్రాంగణాలను మంగళవారం ప్రారంభించనున్నారు. ఈ ప్రాంగణాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను సోమవారం స్థానిక జిల్లా 16వ అదనపు కోర్టు న్యాయమూర్తి వి.శ్రీనివాసరావు పరిశీలించారు. అనంతరం న్యాయమూర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ కోర్టు ప్రాంగణాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌తో పాటు పలువురు హైకోర్టు న్యాయమూర్తులు రానున్నట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ప్రారంభోత్సవానికి సంబంధించి అన్ని పనులు పూర్తయినట్లు తెలిపారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో ఆయా కోర్టుల న్యాయమూర్తులు లక్ష్మీరాజ్యం, షేక్ రియాజ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

మైలవరం: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో క్లబ్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు మాట్లాడుతూ కళాశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్ డాక్టర్ ఓ.రమాదేవి, డీన్ ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ వి. సూర్యనారాయణ, డీన్ అకాడమిక్స్ డాక్టర్ శ్రీనివాసరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో అధ్యాపకులు

మౌలిక సదుపాయాలు పరిశీలించాలి

పేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి

జగ్గయ్యపేటఅర్బన్: రూట్ ఆఫీసర్లు వారి రూట్‌లో ఉన్న అన్ని పోలింగ్ స్టేషన్లను సందర్శించి మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించాలని, లేకుంటే తమ దృష్టికి తీసుకురావాలని జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా సివిల్ సప్లయ్స్ పీడీ జి.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం 23 మంది రూట్ ఆఫీసర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వారికి రూట్ మ్యాప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూట్ ఆఫీసర్లు రూట్‌తో పాటు డిస్ట్రిబ్యూషన్ విభాగంలో కూడా విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌ను పోలింగ్ సిబ్బందికి మెటీరియల్‌ను అందజేసే కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నామని, దానిలో 23 కౌంటర్‌లు ఉంటాయన్నారు. మధ్యాహ్నానికి డిస్ట్రిబ్యూషన్ పూర్తి చేయాలని, తరువాత ఒక్కొక్క రూట్‌కు బస్సులను తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్‌ను ఇస్తామని, ఎక్కడ ఇస్తే అక్కడే అదే సమయంలో వేయాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత ఈవీఎంలను బస్సుల్లో తీసుకెళ్లి విజయవాడ నిమ్రా కాలేజీకి తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు.



పేట తహసీల్దార్ కార్యాలయంలో రూట్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహిస్తున్న ఆర్‌వో వెంకటేశ్వర్లు

ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌తో సమీక్ష...

తహసీల్దార్ కార్యాలయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ 10 మంది టీమ్‌తో ఆర్‌వో వెంకటేశ్వర్లు సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ఉన్న 5 చెక్ పోస్టులైన గరికపాడు, గండ్రాయి, ముక్త్యాల, వత్సవాయి, శివాపురంలలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఎప్పటికప్పుడు కవర్ చేస్తూ ఉండాలన్నారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య వారు పట్టుకున్న సొత్తును, సామగ్రిని తమకు రిపోర్ట్ చేయాలన్నారు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే ఫీల్డ్‌లోకి వెళ్లి పరిశీలన చేసి ముందుగా ఫొటోలు తీయాలన్నారు. అక్రమ కరెన్సీని పట్టుకుంటే వెంటనే ఎఫ్ఐఆర్ చేయకుండా, వారు ధ్రువీకరణ పత్రాలు చూపించేందుకు కొంత సమయం ఇవ్వాలని పోలీసులకు సూచించారు. ఏఈఆర్‌వో, తహసీల్దార్ శేషగిరి, మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో రమేష్‌బాబు, సీఐ జానకీరామ్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.50 వేల విరాళం

తిరుమలగిరి(జగ్గయ్యపేట): ప్రముఖ పుణ్యక్షేత్రం వాల్మీకోద్భవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి రూ.50,460 విరాళాన్ని ఓ భక్తుడు అందజేసినట్లు ఆలయ చైర్మన్ భరద్వాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఉప్పుటూరి శ్రీనివాస్ విరాళాన్ని అందించారన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానార్చకుడు తిరునగరి రామకృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు ప్రారంభం

నూజివీడు, తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో ప్రశాంతంగా పరీక్షలు



నూజివీడు జెడ్పీ బాలికల హైస్కూల్ పరీక్ష కేంద్రంలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న పోలీస్ సిబ్బంది



హైస్కూల్ సెంటర్లో పరీక్ష రాసేందుకు సిద్ధంగా విద్యార్థులు

నూజివీడు: నియోజకవర్గ పరిధిలోని 17 పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు నిర్వహించిన తెలుగు పరీక్షకు 3620 మందికి గాను 3381 మంది హాజరవగా 239 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభమైనప్పటికీ 8.30 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు. తాగునీటి వసతిని, ప్రతి రూంకు బెంచీలు, ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందిని, వైద్య సిబ్బందిని నియమించారు. నూజివీడు పట్టణంతో పాటు నూజివీడు మండలంలో కలిపి 9 పరీక్షా కేంద్రాల్లో 1917 మందికి 109 మంది గైర్హాజరుకాగా 1808 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఆగిరిపల్లి మండలంలోని 3 పరీక్షా కేంద్రాల్లో 662 మందికి గాను 43 మంది గైర్హాజరయ్యారు. చాట్రాయి మండలంలోని 2 పరీక్షా కేంద్రాల్లో 396 మందికి గాను 38 మంది గైర్హాజరయ్యారు. ముసునూరు మండలంలోని 3 పరీక్షా కేంద్రాల్లో 645 మందికి 49 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను విధించారు.

గంపలగూడెం: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మండలంలోని ఆరు కేంద్రాలలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఆయా కేంద్రాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 887 మంది విద్యార్థులకు 41 మంది పరీక్షకు హాజరు కాలేదు. గంపలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో 199 మందికి ముగ్గురు, తోటమూల సరస్వతి విద్యాలయంలో 96కు ఒక్కరు, శాన్‌జోష్ హైస్కూల్లో 114 మందికి గాను 14 మంది, గాయత్రి హైస్కూల్లో 160 మందికి ఇద్దరు, ఊటుకూరు హైస్కూల్ కేంద్రంలో 137 మంది విద్యార్థులకు ఆరుగురు, శ్రీ సిద్ధార్థ విద్యాలయంలో 181 మందికి గాను 15 మంది పరీక్షకు హాజరు కాలేదని ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు తెలిపారు.

ఆగిరిపల్లి: పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఆగిరిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో, ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్‌లో, ఎస్‌వీ పబ్లిక్ స్కూల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 662 విద్యార్థులకు 619 మంది హాజరయ్యారు. 43 మంది గైర్హాజరయ్యారు. తహసీల్దార్ మృత్యుంజయరావు, ఎస్సై సురేంద్రకుమార్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

చాట్రాయి: మండలంలోని చాట్రాయి జెడ్పీ హైస్కూలు, ఆర్‌సీఎం స్కూల్లో సోమవారం నిర్వహించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జెడ్పీ హైస్కూల్లో 223 మందికి 205 మంది, ఆర్‌సీఎం స్కూల్లో 173 మందికి 153 మంది పరీక్షలకు హాజరయ్యారని ఎంఈవో తెలిపారు.

ఇబ్రహీంపట్నం: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మండలంలోని పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాల్లో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కొండపల్లి, గుంటుపల్లి, మూలపాడులోని నాలుగు జెడ్పీ పాఠశాలలతో పాటు మరో ఏడు ప్రైవేట్ పాఠశాలల్లో మొత్తం 11 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో 1,653 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావల్సి ఉండగా 1,603 మంది హాజరయ్యారు. 50 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. తొలిరోజు ఫస్ట్‌లాంగ్వేంజ్ పరీక్ష ముగిసినట్లు వెల్లడించారు.

జి.కొండూరు: పదో తరగతి పరీక్షలు సోమవారం తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జి.కొండూరు మండల పరిధిలో జి.కొండూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏబీ రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా స్థానిక ఆక్స్‌ఫర్డ్, శ్రీసాయి ప్రయివేటు పాఠశాలలు, వెలగలేరు జెడ్పీ హైస్కూల్లో ఒక్కొక్క పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఐదు పరీక్షా కేంద్రాలకు 656 మంది విద్యార్థులు తొలిరోజు పరీక్షకు హాజరవ్వాల్సి ఉండగా 643 మంది, ప్రైవేటుగా పదో తరగతి చదువుతున్న 46 మంది పరీక్షకు హాజరవ్వాల్సి ఉండగా 35 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

రెడ్డిగూడెం: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మండలంలోని నాలుగు కేంద్రాలలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఆయా కేంద్రాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన మొత్తం 471 మంది విద్యార్థులకు గాను 10 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. రెడ్డిగూడెం గీతాంజలి హైస్కూలో 126 మంది, రెడ్డిగూడెం జిల్లా పరిషత్ హైస్కూలో 105, రంగాపురం గురుకుల పాఠశాలలో 115 మంది, రంగాపురం కస్తూర్బాగాంధీ పాఠశాలలో 125 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరైనట్లు ఎంఈఓ పి.రమేష్ తెలిపారు. మొత్తం 471 మందికి గాను 10 మంది గైర్హాజరయ్యారు.

మైలవరం: పదో తరగతి పరీక్షలు మైలవరంలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పదవ తరగతి పరీక్షలకు మొత్తం 1,378 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వీరిలో రెగ్యులర్ స్టూడెంట్స్ 1,101కి 1,063 మంది విద్యార్థులు హాజరు కాగా, ప్రైవేట్ స్టూడెంట్స్ 114 మంది హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారి ఎల్.బాలు తెలిపారు.

విస్సన్నపేట: విస్సన్నపేటలో ఆరు పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నిర్వహించారు. మొదటి రోజు పరీక్షకు 1,147 మంది విద్యార్థులకు గాను 1,091 మంది హాజరు అవగా 56 మంది గైర్హాజరు అయారని ఎంఈఓ సుధాకర్ తెలిపారు.

ఏ.కొండూరు: మండలంలోని కంభంపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణారావుపాలెం అంబేడ్కర్ గురుకుల కళాశాల పరీక్షా కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 304 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ రాజశేఖర్ తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 199 మంది విద్యార్థులకు 199 మంది హాజరయ్యారని, అంబేడ్కర్ గురుకులల కళాశాలలో 121 మంది విద్యార్థులకు 105 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. 16 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని వివరించారు.

తిరువూరు: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొత్తం 1,053 మంది విద్యార్థులకు 971 మంది తొలిరోజు పరీక్షలకు హాజరయ్యారు. పట్టణంలోని శ్రీనిధి, నాగార్జున, సెంట్ ఆన్స్, శ్రీచైతన్య, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. శ్రీనిధి స్కూల్లో 194 మందిని కేటాయించగా, 175 మంది హాజరయ్యారు. నాగార్జున స్కూల్లో 163 మందికి 158, సెంట్ ఆన్స్‌లో 166కి 157, శ్రీచైతన్యలో 154కి 143, బాలికోన్నత పాఠశాలలో 199కి 171, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 177 మందికి 167 మంది హాజరయ్యారు. మొత్తం 82 మంది పరీక్షలకు గైర్హాజరయ్యారని ఎంఈవో-2 రామకృష్ణ తెలిపారు.

ముసునూరు: మండలంలో 584 మంది 10 వతరగతి విద్యార్థులు తొలిరోజు పబ్లిక్ పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ బీవీఎస్ సుబ్బారావు తెలిపారు. ముసునూరు, చెక్కపల్లి, గోపవరం పరీక్షా కేంద్రాల్లో సోమవారం తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ముసునూరులో 201 మంది, చెక్కపల్లిలో 236 మంది, గోపవరంలో 147 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఎంఈవో చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తును ఎస్సై పి.వాసు, ఏఎస్సై ఫణి భూషణరావు పరిశీలించారు.



జి.కొండూరు జెడ్పీ హైస్కూల్లో పరీక్షలు రాసి బయటకు వస్తున్న విద్యార్థులు



కేతనకొండ జానెట్ పాఠశాలలో పరీక్ష హాల్‌లోకి వెళ్తున్న టెన్త్ క్లాస్ విద్యార్థులు



ఆర్‌సీఎం పరీక్ష కేంద్రం వద్ద హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు